# క్రైస్తవులు రాజ్యములను మారుట

## Christians' Transfer of Realms

**పాఠ్యోద్దేశము:** ఒక పాపి లోక రాజ్యము నుండి క్రీస్తులోనికి ఎలా వెళ్ళునో చూపించుట.

**లేఖనములు:** 1 కొరింథీ. 12:12,13; ఎఫెసీ. 2:19-22; కొలొస్స. 1:13,18; యోహాను 3:3-8.

## ఉపోద్ఘాతము

"ఆదామునందు"న్న మానవుని కొరకు చాలా గంభీరమైన తలంపు ఏమిటంటే దేవుడు క్రీస్తు ద్వారా ఈ లోకంలో ఒక క్రొత్త యుగమును స్థాపించాడు. ఆయన పాత యుగాన్ని ముగించలేదు; కాబట్టి రెండు యుగములు ఒకేసారి మనము కలిగి యున్నాము. పౌలు గలతీయులకు వ్రాస్తూ "ప్రస్తుతము దుష్టకాలములో" అను క్రీస్తు సంఘము వెలుపల ఉన్న కాలము గూర్చి మాట్లాడెను, గలతీ. 1:4. "మనము మాట్లాడునది" అను దానిని సూచించుటకు మరొక పదజాలమును మనము వాడవచ్చు కాని దేవుడు సులభంగా "క్రీస్తునందు" అను క్రొత్తయుగమని పిలిచెను. దేవుని నుండి గొప్ప రాజ సమూహము యొక్క స్థాపితము అను దృక్పథమును మనము గ్రహించు చున్నాము. దేవుడు క్రీస్తును తన కుడి పార్శ్వమునకు హెచ్చించి పరలోకమందును మరియు భూమి మీదను ఆయనకు సర్వాధికారము ఇచ్చినప్పుడు అది మన లోకము లోనికి వచ్చెను. ఈ రాజ్యములోనే యేసు రాజు వలే మరియు ప్రధానయాజకుని వలే దేవుడు భూమి మీద తన రాజ్యమును నిర్వహించును (యోహాను 18:36,37; అపొ. కార్య. 2:36; 5:31).

మత్తయి 24:40, 41లో ఈ వాస్తవికతను గూర్చిన ఒక స్పష్టమైన దృష్టి ఇవ్వబడెను. "ఆ కాలమున ఇద్దరు పొలములో ఉందురు; ఒకడు తీసికొనిపోబడును. ఒకడు విడిచిపెట్టబడును. ఇద్దరు స్త్రీలు తిరుగలి విసురుచుందురు ఒకతె తీసికొని పోబడును, ఒకతె విడిచిపెట్టబడును." "క్రీస్తునందు" విశ్వాసులైన ప్రజలకొరకు యేసు ఒక రోజున తిరిగి వస్తాడు. ఆయన వారిని దేవుని యొద్దకు చేర్చును వారు దేవుని రాజ్యములో ఉందురు (1 కొరింథీ. 15:24). వారు యేసు దేవుని యొద్దకు తెచ్చు కుమారులై యుందురు (హెబ్రీ. 2:10).

ఒక్కసారి ఆలోచించుము, ఈ లోకములో ఇప్పుడు రెండు విభిన్నమైన రాజ్యములు లేదా యుగములకు సంబంధించిన ప్రజలు కలిసి జీవించడము మరియు పనిచేయడము మనము చూస్తున్నాము. సంఘమునకు సంబంధించి పౌలు కొన్ని పదాలను వాడెను. అవి లోపటివారు మరియు వెలుపటివారు. 1 కొరింథీ. 5:9-13 చూడుము. ఒకరాజ్యం సమస్యలతో మరియు దుఃఖముతో సహవాసమగుచున్నది. మరొకటి దేవుని ఆశీర్వాదముల చేత మరియు సంతోషము చేత అభివృద్ధియగుచున్నది. ఒకవేళ ఎవరైనా మంచి చెడుల తెలివితో వారి మనస్సాక్షిని సాధకము చేయు స్థితికి పరిపక్వత చెందినట్లయితే వారు నరకమందు సాతానుతో నివాసము కలిగియుంటారు. తీర్పునొద్ద ఒకవేళ వారు విశ్వాసులుగా ఉన్నట్లయితే వారు దేవునితో నిత్యజీవితమును కలిగియుంటారు. రెండు వైపుల నుండి ప్రజలందరు తీర్పు దినమున హాజరవుదురు. (హెబ్రీ. 9:27,28).

## పాఠము

ఆదాము వలె జన్మించిన ప్రజలకు శుభవార్త ఏమిటి? "క్రీస్తునందు" అను రాజ్యము అచటనుండెను. దీని అందుబాటు అనునది నిత్యమైన ఆత్మీయ వాస్తవిక తయై యున్నది. ఇది ఒక మోటుగా ఉన్న మాటవలె ధ్వనించవచ్చు. ఇది ఒక కాలము యొక్క స్థలము అని పిలుచుటకు లేదా కాలము యొక్క భాగమని నియమించుటకు అవకాశము ఉన్నది. అయినప్పటికిని, ఇది వాస్తవమైనది ఎందుకంటే ఇది నిత్యత్వము యొక్క ఆత్మీయ రాజ్యమునకు సంబంధించినది (ఎఫెసీ. 2:6). క్రీస్తునందు అను పరిస్థితి లోపటి కాలములోనే దాని ఆరంభమును కలిగియుండెను. మరియు మన లోకములో ఇప్పటికిక్కడ నివాసము వలె అందుబాటులో ఉన్నది. అపొ. కార్య. 2వ అధ్యాయములో ఇది పెంతెకొస్తు దినమున మొదటిగా ప్రకటింపబడెను. స్వల్ప కాలమునకు గాని లేదా భౌగోళిక స్థలమునకు గాని సంబంధించినదిగా ఉన్నదని మనము తలంచరాదు. క్రీస్తుసంఘమును నీవు కనుగొనినప్పుడు "క్రీస్తునందు" అను పరిస్థితిని కనుగొనినట్లు నీవు తెలిసికొందువు. దేవుని రాజ్యము యొక్క పౌరులు సంఘ సభ్యులే, వారు క్రీస్తు శరీరము వలె పనిచేయును (రోమా 12:3-8; అపొ. కార్య. 26:18; ఎఫెసీ. 1:22,23; ఫిలిప్పీ. 3:20,21).

ఆదాము రూపములో పుట్టిన మానవుని కొరకు మనము కలిగిన తరువాతి శుభవార్త ఏమిటంటే అతడు ఈ ఆత్మీయ రాజ్యములోనికి మారగలడు. ఈ లోకములో ఇప్పటికిప్పుడే అతని నిత్యత్వము ప్రారంభము కాగలదు. ఇంకా లోక రాజ్యంలో ఉన్న పాపులు తప్పక ఈ ప్రశ్న అడగాలి: "నేనెలా రాజ్యాన్ని మారగలను? దేవుని వాక్యము నుండి ఒక సమాధానము ఇచ్చుటకై యేసు ఈ లోకములోనికి వచ్చి ఆదాము రూపములో జన్మించి ఎలా ఉండెనో మనము తప్పక జ్ఞప్తికి తెచ్చుకోవాలి. మంచి చెడ్డల తెలివితో శారీరక దేహములో ఆయన పరిపూర్ణమైన జీవితమును జీవించెను. ఆయన ఒక్కసారి కూడా చెడు ను కోరుకొనలేదు. జీవ నియమమును గూర్చి ఆయన మానవాళికి జ్ఞానము కలిగించెను (యోహాను 1:3-5). పాపము కోసం పరిపూర్ణమైన బల్యర్పణను లోకమునకు ఇచ్చుటకై ఆయన చనిపోయెను. కాని దేవుడు ఆయనను లేపెను. లోకములో ఆదామునందు అను పరిస్థితిలోనుండి బయటకు వచ్చి క్రీస్తు లోనికి మారుటకు పరిపక్వత కలిగిన మానవాళి కొరకు మార్గమును ఆ విధముగా యేసు సిద్ధపరచెను. క్రీస్తునందు అను రాజ్యమును సాధ్యపరుచుటకై కూడా ఇదే జరిగినది. అపొ. కార్య. 2వ అధ్యాయములో పెంతెకొస్తు

దినమున దేవుని రాజ్యము రాజువలె నున్న క్రీస్తుతో ఉండియున్నట్లుగా అది మనకు భౌగోళిక పరిమాణమును ఇస్తుంది.

రాజ్యము మారుట ఎట్లో తెలుసుకొందుము. యేసు నికోదేముతో చెప్పెను. "ఒకడు తిరిగి జన్మించిన వాడైతే తప్ప అతడు దేవునిరాజ్యమును **చూడలేడు.**" (యోహాను 3:3-8). ఇప్పటికిప్పుడు ఇక్కడ ప్రపంచ రాజ్యములో ఆదామునందు అను అంధకార రాజ్యమునుండి క్రీస్తునందు క్రీస్తునందు దేవుని రాజ్యములోనికి మారుట సాధ్యమే. మొదటి శతాబ్దములో కొలస్సీలో నున్న పరిశుద్ధులు ఈ ప్రవేశమును పొంది యుండుట మనము చూడగలము (కొలొస్స. 1:12,13). కొలొస్సయులకు వ్రాసిన మొదటి అధ్యాయములో ఇతర ఆసక్తికరమైన పదజాలమును కూడా మనము కనుగొనగలము. అన్నియు యేసు కొరకు మరియు ఆయన ద్వారా సృజించబడెనని మనము చూచెదము. ఆయన యందు సమస్తమును ఉండెను. ఆయన శరీరమునకు శిరస్సు ఆయన శరీరము సంఘము అని పిలువబడెను. దేవుని కుడి పార్శ్వమునకు క్రీస్తు ఆరోహణ మాయెను కాని ఈ లోకములో ఇప్పటికిప్పుడు ఆయన శరీరములో భాగముగా మారుట సాధ్యమని మనము కనుగొందుము (కొలొస్స. 1:16-18). దేవుని ఇంటి యొక్క పౌరులుగా మనం మారగలమని మనము కనుగొనియున్నామని చెప్పుట చేత సంక్షిప్తపరచెదము (హెబ్రీ. 3:6). మనము దేవుని రాజ్యములోనికి మారగలము. క్రీస్తు సంఘము క్రీస్తు శరీరమైయున్నది. మనము ఇప్పుడు క్రీస్తు సంఘములోనికి ప్రవేశించగలము. అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయములో ఇది మొదటిసారి జరిగియుండెను (అపొ. కార్య. 2:38, 47).

దీనిలో మనము ఒక భాగమైయుండునట్లు మనము తప్పక తిరిగి జన్మించ వలెనని యేసు చెప్పెను. నివాసము యొక్క రెండు అవకాశములను మాత్రమే మనము కలిగియున్నాము. "శరీరమూలముగా జన్మించినది శరీరమును ఆత్మ మూలముగా జన్మించినది ఆత్మయునైయున్నది" (యోహాను 3:6). యేసుక్రీస్తు ఆత్మీయ త్రోవను తన మరణము, సమాధి మరియు పునరుత్థానము వలన ఒక పాపి ప్రయాణము చేయునట్లు సిద్ధపరిచెను. ఈ త్రోవ, మరణము నుండి జీవమునకు నడిపిస్తుంది (యోహాను 5:24). యేసు పునరుత్థానము దేవుని శక్తి చేత సంపూర్తి చేయబడింది మరియు ఆదామునందు ఉన్న మానవుడు తిరిగి జన్మించగలడను మార్గమును ఇది స్థాపించెను. విశ్వాసమును మరియు పశ్చాత్తాపమును మనము వృద్ధి చేసికొనిన తరువాత యేసుక్రీస్తు యొక్క మరణము, సమాధి మరియు పునరుత్థానము ద్వారా వెళ్ళుట చేత మనము తిరిగి జన్మించిన వారమై యున్నాము. దేవునికి వందనములు. ఇది ఆత్మీయ సాధకమైయున్నది ప్రతిఫలముగా అది యేసుకు చేసినట్లే మనలను కూడా భౌతికపరముగా బాధపరుచు కోరుచున్నది.

క్రొత్త జన్మ కలిగియుండుటకు నీళ్ళు మరియు సిద్ధపరచబడిన ఆత్మ తప్పక యుండవలెను (యోహాను 3:5). ఇది ఆత్మీయ జన్మమైయున్నది. మనము యేసుతో మృతిపొందుదుము. మనము యేసుతో సమాధి చేయబడ్డాము. మరియు దేవుడు ఆయనను లేపినట్లుగా ఆయన మనలను కూడా లేపును. ఈ ఆత్మీయ జన్మలో పరిశుద్ధాత్మ ద్వారా దేవుడు మరియు యేసు మనతో ఉన్నారు. బైబిలు ప్రకారము నీటి బాప్తిస్మములో ఇదంతయు జరిగే సంఘటన ఇది. ఆదామునందు ఉన్న మానవుని కొరకు క్రొత్త జన్మ ఎట్లు సంపూర్తి అయినదో మన వాక్య భాగములో రోమా 6:1-11 చూపిస్తుంది. ఆయన మరణములో అతడు యేసుతో చేరును. అతడు యేసుతో కూడా సమాధి చేయబడెను. మరియు దేవుడు యేసును ఎట్లు లేపెనో, క్రీస్తునందు జీవితము యొక్క క్రొత్తదనమునకు ఆయన అతడ్ని కూడా లేపును రోమా 6:3,4. ఇది ఆదాము నందు జన్మించిన మానవుని ఆత్మ యొక్క క్రొత్త జన్మయై యుండగా అతని శరీరమునకు సంబంధించి ఆదామునందుండు స్థితిని ఇది మార్చజాలదు. అతడు అదే శరీరమును కలిగియున్నాడు. మరియు దేవుని యెడల అతని ఆత్మ సజీవముగా మార్చబడకమునుపు అతడు కలిగిన బలహీనతలే ఇప్పటికి ఉన్నవి.

1 కొరింథీ. 15:22లో ఉన్న సూత్రము ఇప్పటికి పనిచేస్తుంది; "ఆదామునందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రతికింప బడుదురు". దీని అర్థమేమిటంటే ఆదాము నందు ఉన్న మానవుడు తిరిగి జన్మించిన అతడు తన ఆత్మలో దేవుని యెడల సజీవుడైయున్నాడు. అయినప్పటికిని, భౌతికముగా చనిపోవు దేహములో అతడు ఉన్నాడు. అతని భౌతిక మరణము తప్పింపజాలనిది అయినా అతని శరీరము మరియు ఆత్మ కొరకు కూడా సూత్రము పనిచేయును. మానవాళి యొక్క శరీరము మరియు ఆత్మ చనిపోతాయి ఎందుకంటే అవి ఆదాముకు సంబంధించినవి. ఈ రెండూ నిత్యత్వములో సజీవముగా చేయబడగలవు. రోమా 8:9-11 యొక్క తరువాత అభ్యాసమందు ఇది పనిచేయును. ఫిలిప్పీ. 3:20,21; 1 యోహాను 3:1-3 చూడుము.

పరిశుద్ధాత్మ నడిపింపు చేత పౌలు చెప్పాడు, ఇదంతయు బాప్తిస్మమునందు జరుగును. 1 కొరింథీ. 12:13లో అతడు చెప్పాడు, ఈ బాప్తిస్మము సంఘమైయున్న క్రీస్తు శరీరములోనికి కొరింథీయులు వెళ్ళు మార్గముగా కూడా ఉన్నది. కొరింథీయులు క్రీస్తునందు పవిత్రపరచబడిన దేవుని సంఘమువలె సూచించబడిరి (1 కొరింథీ. 1:2). కాబట్టి ప్రపంచరాజ్యములో అంధకార రాజ్యము నుండి క్రీస్తునందు అను యుగమునకు మనము క్రొత్త జన్మ ద్వారా మారగలము అని చెప్పగలము. నీటిలో ముంచబడుట చేత యేసుతో మరణము సమాధి మరియు పునరుత్థానము ద్వారా వెళ్లుటచేత క్రొత్త జన్మ సంపూర్తియగుతుంది. ఈ బాప్తిస్మము ఆత్మీయ కార్యమగునట్లు, పశ్చాత్తాప్త హృదయముతో పాటుగా విశ్వాసము మొదట స్థాపించబడాలి. ఈ బాప్తిస్మము దైవిక మూలమైనది ఎందుకంటే క్రొత్త జన్మ యొక్క చివరి స్థానమును ప్రారంభించుటకు దేవుని చేత

ఇది నియమించబడెను. ఒక సాధకమైన ఉదాహరణను చూచుటకు అపొ. కార్య. 8:35-39 ను చదువుము.

దేవుని కుమారుడైన యేసు రాజ్యములోనికి మన మార్పులో వెంటనే పొందుకొను ఆశీర్వాదములను జ్ఞప్తికి తెచ్చుకొందుము (కొలొస్స. 1:13). ఏలుబడి చేయుచున్న శక్తుల వలె నున్న ఆదామునందు సమస్యలన్నింటి నుండి మనము విడుదల కలిగియున్నాము. మన గత పాపములు మరచి పోబడినవి అని దేవుని మనస్సులో మార్పు చేయబడెను. కనుక అవి ఎన్నడు జరుగలేదని మనము మరచిపోగలము (హెబ్రీ. 8:12). మనము ఇప్పుడు క్రీస్తు శరీరము యొక్క భాగమైయున్నాము, అది ఆయన సంఘము. సంఘము అనగా భూమి మీద దేవుని రాజ్యము యొక్క పౌరులను కలిగియున్నది మన క్రొత్త స్థితి ఈ విధముగానున్నది. మన క్రొత్త గుర్తింపు యొక్క ముద్రగా మనలో నివాసముంటున్న తన స్వంత పరిశుద్ధాత్మతో దేవుని కుమారులుగా ఉన్నది. ఇంకనూ, అనేక ఇతర ఆశీర్వాదములున్నవి అవేమిటంటే క్రొత్తనిబంధన దేవుని నీతి యేసుక్రీస్తు యొక్క ప్రధాన యాజకత్వం నీతిమంతులుగా తీర్చబడుట, పరిశుద్ధ పరచబడుట మరియు బైబిలు గ్రంథము ఇంకా శ్రేష్టమైన వాటి కొరకు కూడా నిరీక్షింపదగినది ఏదంటే క్రీస్తునందు ఉన్న వారికి ఏలుచున్న కృప ఉంటుంది.

క్రీస్తునందు మనము దేవుని పరిశుద్ధులందరితో తోటి పౌరులమైయున్నాము. మరియు ఈ పరిశుద్ధులే దేవుని ఇల్లును లేదా రాజ్యమును తయారు చేయుదురు. ఇది దేవుని పరిశుద్ధ ఆలయమైయున్నది. మరియు మనము జీవిస్తున్న ఈ లోకములో ఇక్కడ ఇది ఆయన నివాసముండు స్థలమైయున్నది. వీరు భూమి మీద దేవుని రాజ్యము యొక్క పౌరులుగా ఉన్నారు. యేసుక్రీస్తు మూలరాయియై యున్నాడు. మరియు అపొస్తలుల మరియు ప్రవక్తల బోధ పునాదియైయున్నది (ఎఫెసీ. 2:19-22). కాబట్టి క్రీస్తునందు ఉండుట అను అర్థము ఏమిటంటే మనము దేవుని రాజ్య పౌరులమైయున్నాము.

## చర్చకోసం ప్రశ్నలు

1. మన కాలములో చాలా గంభీరమైన దృక్పథము ఏమిటి?
2. ఈ లోకములో ఇప్పుడు రెండు యుగములు ఒకేసారి పనిచేయుచున్నవి ఈ తలంపునకు సంబంధించి మత్తయి 24:40,41 వివరింపుము.
3. "ఆదామునందు" జన్మించిన మానవునికి శుభవార్త ఏమిటి?
4. "క్రీస్తునందు" రాజ్యమును వివరించుటకు పదజాలమును కనుగొనుట మోటుగా ఉండవచ్చు ఎందుకు?
5. మన రాజ్యముల మార్పును చర్చించుటకు ఎవరి జీవితము మొదటిగా చర్చించ బడవలెను?
6. దేవుని రాజ్యమును "క్రీస్తునందు" యుగమునకు కలుపుము.
7. క్రీస్తు దేవుని కుడిపార్శ్వమునకు పునరుత్థానుడయ్యెను. ఇక్కడ వదిలివేయబడిన ఆయన యొక్క ఆత్మీయతత్వము ఏమిటి?
8. క్రీస్తు సంఘమును "క్రీస్తునందు" యుగమునకు కలుపుము.
9. 1 కొరింథీ. 15:22 పట్ల మీ యొక్క అవగాహనను తెలియజేయుము.
10. నిన్ను నీవు "క్రీస్తునందు" యుగములోనికి కలుపుకొనుము.